19 నుంచి జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు

పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: డిసెంబరు 19 నుంచి 21 వరకు తిరుపతిలో జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్లను తన ఛాంబర్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సంబరాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ముందుగా జోనల్ స్థాయి సాంస్కృతిక పోటీలు జరగనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి, విశాఖపట్నం ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో డిసెంబరు 7, 8, 9 తేదీల్లో పోటీలు జరగనున్నాయని చెప్పారు. సంప్రదాయ నృత్యరీతులైన కూచిపూడి, ఆంధ్ర నాట్యం, భరత నాట్యం, గాత్రం, జానపద కళారూపాలైన డప్పులు, తప్పెటగుళ్లు, గరగలు, చెక్క భజన, పులి వేషాలు, బుట్ట బొమ్మలు, కాళికా వేషాలు, ఉరుములు, గిరిజన కళారూపాలైన థింసా, కొమ్ముకోయ, సవర, లంబాడీ విభాగాల్లో జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని చెప్పారు. జిల్లా కళాకారులు ఈ పోటీల్లో పాల్గొని, విజయభావుటా ఎగురవే యాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌వి ప్రసన్నకుమారి, ఇతర అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు పై శిక్షణా కార్యక్రమం

ఎమ్మార్వో ఆదిలక్ష్మి

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలో ఉన్న ధాన్యం కొనుగోలు సిబ్బందికి అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మార్వో పి ఆదిలక్ష్మి అధ్యక్షతన ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్లు రైతుల సహాయకులు రూట్ ఆఫీసర్లు ఆఫీసర్లకు వారి వారి విధి విధానాలను తెలియపరిచారు ఈ సంవత్సరం దాన్యం కొనుగోలు నందు ప్రభుత్వం ఆదేశాల మేరకు మిల్లర్లు యొక్క పాత్రను ఏమాత్రం ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి నిర్మల మురళి అప్పలనాయుడు వ్యవసాయ సహాయకులు ధాన్యం కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు, నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: పాల్తెరు కోడూరు గ్రామంలో బుధవారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో, పాల్టేరులో సర్పంచ్, జెడ్పీటీసీ, ఎమ్పీటీసీ,ఏఏబీ చైర్మన్ పాల్గొన్నారు, కోడూరులో ఎంపీపీ ప్రతినిధి మధు , రెడ్డి కృష్ణ మూర్తి వైస్ సర్పంచ్, వ్యవసాయాధికారి పాల్గొన్నారు, కే.శిరీష మాట్లాడుతు రైతులు రైతు భరోసా కేంద్రం లో సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ వారు పీఏసీఎస్ లు, వాలంటీర్ల తో కలిపి ధాన్యము కొనుగోలు చేయటం జరుగుతుందని వాటికి పర్యవేక్షించి, ఈ పంట నమోదు-ఈకేవైసీ అయిన రైతుల కిషెడ్యుల్ ఇచ్చి ధాన్యము కొనుగోలు జరిగేలా రైతుభరోషా కేంద్రం సిబ్బంది చూస్తారని, దీనికి రైతులు, గ్రామ పెద్దలు సహయకరిం చలని కోరారు. ధాన్యం నాణ్యతాప్రమాణాలు అనగా తేమ 17/%, కెళిలు, తక్కువ శ్రేణి గింజలు 6%, పురుగుపట్టిన, పరిపక్వం కానీ గింజలు 3%, రంగు మారిన గింజలు 5%, మట్టి,వ్యర్థ పదార్థాలు 1%, చెత్త,తాలు 1% కి మించి ఉండకుండా బాగా శుభ్రపరిచి ధాన్యం కొనుగోలు ఇవ్వాలని కోరారు. ఈక్రాప్ చేసుకున్న రైతులకు ఫిజికల్ ఎక్నాలిజిమెంట్ రసిదు పంపిణీ చేశారు కార్యక్రమంలో విఏఏ ఏఈఓ పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్టాలి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా సమస్యలు తలెత్తకుండా అధి కారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ తాసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికిముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఈయన మాట్లాడారు. మండల ప్రొక్యూర్ కమిటీ ఆధ్వర్యంలో గన్ని బ్యాగులు గాని, రవాణాగాని, ఈ క్రాప్ట్ నమోదు వగైరా సమస్యలతో రైతుల అవస్థలు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది ధాన్యంలో తేమశాతాన్ని పక్కాగా ధ్రువీకరించిన అనంతరం మిల్లుకు తరలేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఏవో అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

భూములిస్తే.... కూడుపోయినట్టే...!

- పోలవరం ఎడమ కాలువ బాధిత రైతుల ఆందోళన
-ఇవ్వలేమంటూ ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొరకు వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పోలవరం ఎడమ కాలువ కోసం చేపడుతున్న భూసేకరణలో చిన్న, సన్నకారు రైతులకు చెందిన భూములు పోతుండటం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్తూరు గ్రామంలో భూసేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ బి.సుదర్శన దొర ఆధ్వర్యంలో రైతులతో గ్రామసభను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కొత్తూరు గ్రామ రెవెన్యూలో 300 కుటుంబాలకు చెందిన భూమి పోలవరం ఎడమ కాలువలో 70 ఎకరాలు పోతుందని, ఆ భూములు పోతే 300 కుటుంబాల రైతులకు దిక్కులేకుండా పోవడమే కాక, గ్రామం వదిలి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భూములు ఇచ్చే ప్రసక్తే లేదని, ప్రాణాలు పోయినా భూములు వదులుకోమని రైతులు, మహిళలు వెల్లడించారు. 70 ఎకరాల భూమి మూడు వందల కుటుంబాలకు చెందినవి అంటే ఈ రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులు ఎంత చిన్న సన్నకారు రైతులో ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో ఆలోచించాలని కోరారు. భూమికి బదులు భూమయినా ఇవ్వండి లేదా డిజైన్ అయినా మార్చాండంటు రైతుల తరుపున ఆ గ్రామ రైతు పొట్నూరు సంతోష్, రైతులు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) బి.సుదర్శన్ దొరకు తెగేసి చెబుతూ.. ఇదే విషయాన్ని పై అధికారులు తెలియజేయాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది, పోలవరం డిఈ, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన వరి పంట దిగుబడి

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలో 37 రెవెన్యూ గ్రామాల్లో 58 పంట కోత ప్రయోగములు జిల్లా గణాంక అధికారుల నుండి ఇవ్వబడినవి ఇప్పటివరకు 58 అప్లోడ్ చేయబడ్డాయి వాటిలో ఇప్పటికీ కుమిలి, వెంపడం, గుంపం, పతివాడ, పసుపాం గ్రామాల్లో ఐదు పంట కోత ప్రయోగంలు చేయబడ్డాయి. వాటిలో దిగుబడి ఆశించిన దానికన్నా అధికంగానే రావడం జరిగింది పసూపాం గ్రామంలో కంది రమణ పొలంలో వరిపంటలో బీపీటీ 3291,(సోనా మసూరి) మండల వ్యసాయాధికారిని కె.నీలిమ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం నిర్వహించగా 5లి5 ప్లాటు లో14.950 కేజీలు అనగా ఎకరాకు 24 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహనా సదస్సు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రహదారి భద్రతా అవగాహన సదస్సు' రహదారి భద్రతా జిల్లా సభ్యు లు మజ్జి అప్పారావు పర్యవేక్షణలో జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో యువత, ఉద్యోగస్థులు గాయపడ్డ, మృతి చెందుతున్నారని, హెల్మెట్ ,సీటు బెల్టు ధరించక పోవడం... రహదారి నియమాలను పాటించక పోవడం, మద్యం సేవించి వాహనములు నడపడం ద్వారా ఈ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గుడ్ సమరిటన్ ప్రోగ్రాం ద్వారా రూ.5వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రం ప్రమాదాలకు గురైన వారికి సహాయపడి వారికి అందజేయాలని తెలియజేశారు. రహదారి భద్రతా జిల్లా సభ్యులు దేవరపల్లి శ్రీరమమూర్తి విద్యార్థులు వాహనాలను జాగ్రత్తగా నడుపుతున్న, ఓవర్టేకింగ్ చేయరాదని, విదేశాల్లో వలే రహదారి మర్యాదలు పాటించాలన్నారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలకు గురికావడం వల్ల తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తీరని శోకాన్నిను కలిగిస్తున్నారని, ప్రతి లక్షమందిలో 30మంది మృతి చెందుతున్నారు. కార్యక్రమంలో రమేష్ (రోడ్ సేఫ్టీ ఎస్ఐ), రవిశంకర్ ప్రసాద్ (ఎమ్.వి.ఐ), రోడ్సేఫ్టీ ఆఫీసర్ డా.సాయికుమార్, తహశీల్దార్ బంగారు రాజు విద్యార్థులకు జాగ్రత్తలు, సూచనలుతెలియజేశారు. సదస్సులో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమంను నిర్వహించిన కళాశాల సిబ్బందికి, కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మీ, చైర్మన్ బొత్స సత్యనారాయణ తమ అభినందన సందేశాలను పంపించారు..

82 మద్యం సీసాలు పట్టివేత : ఒకరికి జైలు

విశాలాంధ్ర-భోగాపురం: స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో భోగాపురం స్టేషన్ పరిధిలో అనధికార మద్యం రవాణా కేసులో 82 మద్యం సీసాలతో పట్టుబడిన కొల్లిపేట గ్రామానికి చెందిన కొల్లి సూరిబాబు అనే వ్యక్తికి ఆరు నెలలు జైలు శిక్ష రెండు లక్షల జరిమానా విధించారు. ఈ మేరకు బుధవారం ఫస్ట్‌క్లాస్ స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ బివి విజయలక్ష్మి విధించారని, భోగాపురం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఎం.ఆర్.వి అప్పారావు తెలిపారు.

నేర పరిశోధన రంగంలోకి 3డీ టెక్నాలజీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : దేశంలో నేర పరిశోధన రంగంలోకి 3డీ టెక్నాలజీ అందుబాటు లోకి రాబోతుందని బెంగుళూరుకు చెందిన ఎడ్జి 3డీ టెక్నాలజీ ప్రాజెక్టు హెడ్ కె.రవి చెప్పారు. త్వరలో ఫారో, మేటర్ పోర్ట్ అనే కొత్త టెక్నాలజీ విధానం అందుబాటులోకి రానుందని తెలిపారు. నేర పరిశోధనలో కంటికి కనిపించని సాక్ష్యాలను సేకరిం చడంలో 3డి టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. ఇప్పటివరకు కేవలం ఆరోగ్య రంగానికే పరిమితమైన 3డీ టెక్నాలజీ నేర పరిశోధనకు అందుబాటులోకి రానుందన్నారు. బుధవారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో 3డీ టెక్నాలజీతో నేర పరిశోధన ఎలా చేస్తారనే విషయాన్ని ఆయన ప్రదర్శన ద్వారా విద్యార్థులకు వివరించారు. దీనికి ముందర ఆయన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజుతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ 3డీ స్కానింగ్ పోలీసు వ్యవస్థకు, నేర పరిశోధన సంస్థలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులకు వీటిపై శిక్షణనిచ్చి వారిని ఆ సంస్థలో భాగస్వాములను చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, పారా మెడికల్ డీన్ డాక్టర్ లక్ష్మీనరసింహాచార్యులు, విలాస్ చవాన్, ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రవల్లిక, బీఎస్సీ ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తీర్చడమే జగనన్న ధ్యేయం

లొట్లపల్లిలో ఎమ్మెల్యే బొత్స, ఎమ్మెల్సీ ఇందుకూరి పర్యటన

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో ప్రజల కష్టాలను తెలుసుకుని వారి సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా జగన్మోహనరెడ్డి పాలన సాగుతోందని గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు అన్నారు. బుధవారం మండలంలోని లొట్లపల్లి గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరువురు కలిసి గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి వారికి అందుతున్న పథకాలను వివరించి జగన్ పాలనపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ఆరా తీసారు. సచివాలయ పరిదిలో ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ప్రతీ ఫిర్యాదును నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణ, వైసీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్,వైస్ఎంపిపి ఎన్నింటి విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ జన్నెల నూకాలు, సూరిదేముడు, వివిద గ్రామాల సర్పంచ్‌లు పిన్నింటి రవికుమార్, కరక ధశరథ్, కిలారి సూర్యారావు, సూర్రెడ్డి చందు, వైసీపీ మండల నేతలు కె.సూరిబాబురాజు,రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరక్టర్ చలుమూరి సత్యారావు, తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్, ఇన్‌చార్జి ఎంపిడివో రత్నం ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాడంగి పోలీస్టేషన్‌ను డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్రతెర్లాం/బాడంగి: బాడంగి మండలం పోలీస్టేషన్‌లో బుధవారం ఏన్యూల్ ఇన్స్పెక్షన్ ను బొబ్బిలి డీఎస్పీ మోహన్ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ తిరుమలరావు మరియు ఎస్ఐ ఆర్. జయంతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం: లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతిచెందాడని స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ బిఅప్పారావు తెలిపారు. ఆయన వివరాలివి.. మండల పరిధిలోని చోక్కాపు వాని చెరువు వద్ద విశాఖపట్నం మధురవాడ కి చెందిన మండల వాసుదేవ్(39) ఒడిస్సా రాష్ట్రం రాయగడలోని సెంట్రింగ్ పనులు నిమిత్తం ఐదు రోజుల క్రితం బైక్‌పై వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో బుధవారం రాయగడ నుండి వస్తుండగా చొక్కాపు వాని చెరువు వద్ద వాసుదేవు బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. ప్రమాదానికి కరణమైన లారీని అదుపులోకి తీసుకున్నామని ఏఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని శవపంచినామాకు బాడంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అలాగే వాసుదేవకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్దదిక్కు కోల్పోవడంతో భార్యపిల్లలు, కన్నీరు మున్నీరయ్యారు.

జిన్నాం లో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని జిన్నాం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణారెడ్డి 53 మంది రోగులను పరీక్షించడం తో పాటు ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా అంగన్వాడి పాఠశాలల్లో విద్యార్థులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సీఈవో సంధ్యారాణి ఆరోగ్య కార్యకర్త ప్రసన్నకుమారి డీఈవో సంతోష్ ఆశా కార్యకర్తలు రమణమ్మ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు పత్తి కొనుగోలు

జేసీ ఓ.ఆనంద్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు పత్తి కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాటన్ ప్రోక్యూర్ మెంట్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పత్తిని రైతుల నుండి కొనుగోలు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. సాలూరు మార్కెట్ యార్డ్ లో పత్తిని కొనుగోలు చేయడానికి కేంద్రం నిర్దేశించిన ధర కన్నా తక్కువకు కొనుగోలు చేయకూడదని, కాటన్ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. రైతులందరూ స్థానిక సచివాలయాలలో సిఎం యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులు పత్తి సహజమైన రంగు మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి తడవకూడదని, నాణ్యమైన పత్తిని మాత్రమే సిసిఐ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పత్తిలో అపరిపక్వమైన కాయలు వేరు చేయాలని, ఎండిన ఆకులు, కాయలు, కొమ్మలు లేకుండా శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉన్నప్పుడే రైతులకు మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులందరూ ఇ క్రాప్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ లేని రైతులు వ్యవసాయ శాఖ వద్ద ఇ క్రాప్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇ క్రాప్ ఉన్న రైతుల వద్దే కేంద్రం పత్తిని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. 8 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ:6,380, 9 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6,316.20, 10 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6,252.40, 11 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6188.60, 12 శాతం తేమ కలిగిన పత్తి రకం రూ.6124.80 గా కేంద్రం మద్దత్తు ధర నిర్ణయించిందన్నారు. 12 శాతం తేమ దాటిన పత్తిని కొనుగోలు చేసే అవకాశం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రిట్రెడ్, మార్కెటింగ్ శాఖ అధికారి ఎల్. అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ఆర్. శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన అగ్నిమాపక అధికారి కె. శ్రీనుబాబు, కేంద్ర పత్తి కొనుగోలు ప్రతినిధి పి. ప్రవీణ్ క్యారి, రవాణా శాఖాధికారి జి. సత్యనారాయణ, కాటన్ ట్రేడర్స్ ప్రతినిధి ఎస్. కణ్ణన్, పార్వతీపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ బి. శ్రీనివాసరావు, సాలూరు వ్యవసాయ మార్కట్ కమిటీ సెక్రటరీ బి. భారతీ, పాలకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వి. సతీష్ కుమార్ పాల్గొన్నారు.

పేదల బియ్యం పక్కదారి పడితే క్రిమినల్ చర్యలు

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో గిరిజన సహకార సంస్థ సేల్స్ మెన్లు, ఎండియు వాహన యజమానులతో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి నవ్య, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమల్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పేదల బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని, బియ్యం స్టాక్ లో ఎటువంటి వ్యత్యాసాలు వచ్చినా, బ్లాక్ మార్కెట్ కు తరలించినట్టుగా సమాచారం వచ్చిన క్రిమినల్ చర్యలు చేపడతామని పి ఓ నవ్య సిబ్బందికి హెచ్చరించారు. ప్రతి నెల సకాలంలో పేదలకు బియ్యం పంపిణీ జరగాలని, గిరిజన ప్రాంతాల్లో ఎత్తు అయిన కొండ ప్రాంతాలకు కూడా వాహనాలు ద్వారా వెళ్లి పంపిణీ సకాలంలో చేయాలని తెలిపారు, లబ్ధిదారుల వేలిముద్రలు సాంకేతిక లోపంతో పడనట్లయితే ఆ సమస్యను తమ దృష్టికి తీసుకువస్తే ప్రచ్చన్నాయ సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరిసింహమూర్తి, రెవెన్యూ సిబ్బంది, జిసిసి సిబ్బంది, ఎండియు వాహన యజమానులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న 'ఇదేం ఖర్మ'ను జయప్రదం చేయండి

కురుపాం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి జగదీశ్వరి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : డిసెంబర్ 1వ తేదీ నుండి జరగబోవు ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని కురుపాం నియోజకవర్గ పరిధిలోగల అన్ని పంచాయతీలలో ప్రజల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయాలని కురుపాం నియో జకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి టీ జగదీశ్వరి కోరారు. మంగళవారం చినమేరంగి గ్రామం లో ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు స్వగృహం ఆవరణలో కురుపాం నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగదీశ్వరి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందుల కోసం ఇదేంకర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం టీడీపీ చేపడుతుందన్నారు నియోజకవర్గ పరిధిలోగల ఐదు మండలాల పరిధిలో పంచాయతీలలో ఈ కార్యక్రమం పెద్దఎత్తున జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కురుపాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సరిహద్దు ఏజెన్సీ లో గడప గడప మన ప్రభుత్వం

డిప్యూటీ సిఎం రాజన్న దొర కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-పాచిపెంట: సరిహద్దు ఏజెన్సీలో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం విజయవంతమైంది.డిప్యూటీ సి ఎం పీడిక రాజన్న దొర ప్రభుత్వ పథకాలు గూర్చి గిరిపుత్రులకు పూర్తి స్థాయి లో వివరించారు. ఈయన రాకతో గిరిజన ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు అందని వారు వెంటనే తనకు దరఖాస్తు ద్వారా తెలియజేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీడీఓ లక్ష్మి కాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి, చిన్నబాబు హాజరయ్యారు. అనంతరం ఆయన ప్రభుత్వ ఆస్పత్రిలో ఆడశిశువుకు జన్మనిచ్చిన పాచిపెంట మండల ఎంపీపీ ప్రమీ లను పరామర్శించారు. ఇటీవలే పాచిపెంటలో ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా ఆడ శిశువుకు జన్మనిచ్చి పాచిపెంటలో ఆమె నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న బద్నాన ప్రమీలను పరామర్శించి యోగక్షేమాలు అడిగారు. ఎంపీపీ ప్రమీల డెలివరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందేందుకు ప్రజలకు స్ఫూర్తినిచ్చిందని, గిరిజన ప్రాంతంలో కూడా మంచి నమ్మకం కల్గిందని మరోసారి తెలిపారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గిరిజన ప్రాంతంలో ఏరియా హాస్పిటల్స్,సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నారని తెలిపారు. తల్లీ బిడ్డా జాగ్రత్తగా ఉండాలని పలు ఆరోగ్య సలహాలు సూచనలు ఎంపీపీ కి తెలిపారు.పరామర్శించిన వారిలో మండల వైసిపీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

గురుకుల పాఠశాలను ఐటీడీఏ పీవో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కురుపాం : స్థానిక మండల కేంద్రంలో ఉన్నటువంటి ఏపీ రెసిడెన్స్ గురుకుల పాఠశాలను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి విష్ణుచరణ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించి నిర్మాణం జరుగుతున్న ఏకలవ్య పాఠశాల పనులను పరిశీలించి త్వరగాతిగా పనులు పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం స్థానిక సచివాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ పర్యటనలో ట్రైబల్ వెల్ఫేర్ సూర్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశాలు కూడదు

అభివృద్ధిని ప్రజలకు తెలియజేయండి

రూ.21కోట్లతో జలజీవన్ మిషన్ పనులు : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: మూడునెలల కొకసారి జరిగే సర్వసభ్య సమావేశాలు మొక్కుబడిగా కాకుండా అన్నిఅంశాలపై చర్చలు, సభ్యులు గతంలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, శాఖల అధికారులు చేస్తున్న అభివృద్ధి పనులు తెలియజేయాలని ఎమ్మెల్యే అలజింగి. జోగారావు పిలుపునిచ్చారు.బుదవారం ఎంపీపీ బలగ రవణమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.వ్యవసాయ, జలజీవన్ మిషన్,వైద్యం, విద్యుత్, ఉపాధి హామీ పథకం, రహదారుల భవనాలు శాఖల అధికారులు వివరాలను సభ దృష్టిలో పెట్టగా వాటిపై సభ్యులకు ఉండే సందేహాలపై ఎమ్మెల్యే జోగారావు చర్చలు జరిపి నివృత్తి చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ ఏడాదిధాన్యం కొనుగోలులో ఇంతవరకు తీసుకున్న నిర్ణయాలను ఏఓ వివరించగా దానిపై చేపట్టవలసిన కార్యక్రమాల గూర్చి ఎమ్మెల్యే వివరించారు. మండలంలో తయారయ్యే 34మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సకాలంలో ఆర్ బి కేల ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మిల్లులు బ్యాంకు గ్యారంటీలు ఒకటి రెండు రోజుల్లో ఇస్తారని, నెలాఖరునాటికి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మండలములో 18ఆర్ బి కేల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, లచ్చయ్య పేటను అంటిపేటలో కలపగా, వెంకటపురంను ఇప్పల వలసలో కలిపినట్లు ఏఓ అవినాష్ చెప్పారు. గ్రామాల్లో తాగునీరు సమస్యకు శాశ్వత పరిష్కారం జలనీవన్ మిషన్ ద్వారా జరుగుతుందని, దీనికోసం మూడు విడతలుగా ప్రభుత్వం 52గ్రామాలకు 18వేల టాప్లను ఇంటింటికీ వేయడానికి 21.86కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గ్రామీణనీటి సరాపర విభాగం జెఈ పవణ్ కుమార్ చెప్పారు. గతంలో రెండు విడతలుగా 10కోట్ల 20లక్షలు మంజూరు చేయగా కొత్తగా నేడు మరో 11కోట్ల 61లక్షల రూపాయలను మంజూరుచేసనట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఇప్పలవలస, పాపమ్మవలస, కృష్ణరాయపురం, పెదంకలం, జోగమ్మపేట, బక్కుపేట, జాను మల్లువలస, గాదెలవలస, కొత్తవలస తదితర గ్రామాల సర్పంచులు పలు సమస్యలను సభదృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ, జడ్పీటీసీ మామిడి బాబ్జి, డిప్యూటీ తహశీల్దార్ షేక్ ఇబ్రహీం మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో జగనన్న క్రీడా సంబరాలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: నియోజకవర్గస్థాయి జగనన్న క్రీడాసంబరాలు బుధవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమపాఠశాల, బెలగాంలో మున్సిపల్ చైర్పర్సన్ బి.గౌరీశ్వరి ప్రారంభించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ గౌరీశ్వరి మాట్లాడుతూ ఈ క్రీడా సంబరాల్లో పాల్గొని మనజిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడలద్వారా మంచి దేహదారుఢ్యం మంచి ఆరోగ్యం తెలివితేటలు సదువులో బాగా రణించవచ్చునని, కావున ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం రూ.50 లక్షల బహుమతితో ప్రోత్సాహం ఇస్తుందని దాన్ని మన జిల్లా క్రీడాకారులు సాధించి తీసుకు రావాలని ఆమె క్రీడాకా రులను కోరింది. జిల్లా ముఖ్య శిక్షకుడు ఎస్వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సెలక్షన్స్ వాలీ బాల్, కబాడీ, క్రికెట్, బ్యాట్‌మెంట్ క్రీడాంశాలలో మహిళలు, పురుషుల జట్ల ఎంపిక జరుగుతుందని, మండల స్థాయిలో జరిగిన క్రీడలు ఈ రోజు నియోజకవర్గ స్థాయి జరుగుతాయని జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 30 తేదీవరకు పార్వతీపురంలో జరుగునని, తద నంతరం జోనల్ స్థాయి పోటీలు డిసెంబర్ 6, 7 తేదీలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో జరుగు తాయని ఫైనల్స్ డిసెంబర్ 20న పులివెందులలో నిర్వహించడం జగుతుందని తెలిపారు. ఫైనల్లో గెలుపొందిన వారికి మొదటిబహుమతిగా రూ.5 లక్షలు ప్రైజ్‌మనీ పురుషుల, మహిళల విభాగాలకు అందజేస్తారని, రెండోవ బహుమతి రూ.3 లక్షలు, మూడవ బహుమతిగా రూ. లక్ష నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. మనజిల్లానుంచి అంచనాలకు మించి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, మంచి ప్రతిభ కనబరుస్తున్నారని, మన జిల్లా మొదటి బహుమతి వస్తుందని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ కేతిరుపతిరావు. ఎమ్.వాసు దేవరరావు, శ్రీనివాసరావు, బి.రవికుమార్,

వంతెన పనులు సకాలంలో పూర్తి చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం/కొమరాడ : నీటిప్రవాహం కారణంగా నిలిచిన పూర్ణ పాడు-లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై నిర్మాణంలో ఉన్న భారీవంతెన పనులు ప్రత్యేక దృష్టితో సకాలంలో పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కొమరాడ మండలం పూర్ణంపాడు గ్రామంవద్ద వంతెన స్థితిగతులను పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా, ఎమ్.వి.ఆర్. కృష్ణాజీతో కలసి బుధవారం పరిశీలించారు. వంతెన పనులు నిలిచిపోవడానికి గలకారణాలను అడిగితెలుసుకున్నారు. 2015 సంవత్సరంలో అంచనా విలువ రూ.7 కోట్లతో అర్.అర్.కన్స్ట్రక్షన్ ఇన్ఫ్రా కంపెనీ పనులను ప్రారంభించారని, వంతెన పనులు పూర్తి అయ్యేందుకు మూడు పిల్లర్లు, స్లాబుల నిర్మాణం చేపట్టవలసి ఉందని కలెక్టర్ కు వివరించారు. వంతెన నిర్మాణం వలన 39 గ్రామ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నీటి ప్రవాహం తగ్గటంతో జూన్ నెలలోగా వంతెన పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

నియోజకవర్గ సమస్యలపై సీఎంకు ఎమ్మెల్యే వినతి

విశాలాంధ్ర -భామిని: నియోజకవర్గ సమస్యలపై ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డికి విన్నవించిన పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి. బుధవారం శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో వై.ఎస్.జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమం త్రికి పలు సమస్యలను నేరుగా విన్నవించారు. సీతంపేట మన్యంలో అటవీ ఉత్పత్తులు నిల్వల కొరకు కోల్డ్ స్టోరేజ్ భవనం, పుడ్ ప్రోసెసింగ్ సెంటర్ ఏర్పాటు, జంపరకోట రిజర్వాయర్ నిర్మాణ పనులకు నిధులు,భామిని మండల కేంద్రంలో రహదారి విస్తరణ పనులు, బాలేరులో వంశధార ఫ్లడ్ బ్యాంక్, ఛానల్ ఏర్పాటుతో పాటు గృహనిర్మాణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆమె తెలిపారు.

సమస్యలపై సీఎంకు వినతి

విశాలాంధ్ర - పాలకొండ: శ్రీకాకుళం, నరసన్నపేట సీఎం జగన్‌మోహాన్‌రెడ్డి వచ్చిన సందర్భంగా బుధవారం సీఎంను ఎమ్మెల్యేలు, విశ్వసరాయి కళావతి, రెడ్డి శాంతి, కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు మర్యాదపూర్వకంగా కలిసి రాజాం-పాలకొండ నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా తోటపల్లి కుడి, ఎడమల కాలువల ఆధునీకరణ కు చర్యలు తీసుకోవాలని, తోటపల్లి ఎడమ కాలువతో నీలానగరం, ఓపెన్‌హెడ్ చానల్‌ను అనుసంధానం చేసే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించారు.

విశాలాంధ్ర

గురువారం 24 నవంబర్ 2022

పిల్లల అభ్యాసన స్థాయిబట్టీ బోధన

కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: తరగతుల్లో పిల్లల అభ్యసనా స్థాయిని బట్టి, బోధనా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి చెప్పారు. బడి ఈడూ పిల్లలందరూ బడుల్లో ఉండేటట్టుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పిల్లల అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలపై, విద్యాశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, కమిషనర్ సురేష్‌కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పాఠశాలల్లో 6,7,8 తరగతుల పిల్లలందరూ భాష, గణితం సబ్జెక్టుల్లో కనీస సామర్థ్యాలను సాధించడానికి కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. అన్ని సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానాన్ని సాధించడానికి అవసరమైన ప్రణాళికను రూపొందించామన్నారు. పిల్లల స్వభావానికి అనుగుణంగా, వ్యక్తిగత బోధన, అభ్యసన ప్రక్రియలను రూపొందిస్తామన్నారు. అలాగే అభ్యసనలో పిల్లల తల్లితండ్రులను కూడా భాగస్వాములను చేసి, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు వివరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరైన అభ్యసన స్థాయిలు లేక, పాఠాలపై ఆసక్తి లేక బడికి దూరమవుతున్న పిల్లలను గుర్తించి, వారిని తిరిగి రప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో చదువుకున్న యువత, వలంటీర్లతో సాయంత్రం లేదా సెలవు దినాల్లో, పిల్లలు పాఠాలను నేర్చుకోవడంలో సహకారాన్ని అందించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బేస్‌లైన్ పరీక్ష ద్వారా పిల్లల స్థాయిలను గుర్తించి, అందుకు అనుగుణంగా ప్రత్యేక అభ్యసనా పద్ధతులను రూపొందించి, భాష, గణితాల్లో కనీస సామర్థ్యాలను సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠాల బోధనకే కాకుండా, సాధనకు కూడా పీరియడ్లను కేటాయిస్తామన్నారు. పిల్లలకు చదవడాన్ని అలవాటుగా చేసేందుకు ప్రత్యేకంగా ఒక లైబ్రరీ పీరియడ్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాఠాలను బోధించడమే కాకుండా, పిల్లలతో వ్యక్తిగతంగా చర్చించి, వారికి సంపూర్ణ అవగాహన కల్పించడానికి అవసరమైన చర్యలను కూడా చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో డిఇఓ లింగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం మీతోనే సాధ్యం...

సచివాలయ సిబ్బంది శిక్షణలో కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం : పంచాయతీ రాజ్ చట్టాన్ని అమలు చేయడం లో సచివాలయ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదని జిల్లా కలెక్టర్ ఎ. సూర్య కుమారి పేర్కొన్నారు. సచివాలయ వ్యవస్థ మన రాష్ట్రానికే ప్రత్యేకమని, ఈ వ్యవస్థ తో గ్రామ స్వరాజ్య స్థాపనను సాధ్యం చేయగలమని అభిప్రాయం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం విజయనగరం డివిజన్ కు సంబంధించిన సచివాలయం కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు ఏ.పి సేవ- సిటిజెన్ సర్వీసెస్ పోర్టల్ పై శిక్షణాతరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో వాస్తవ అధికారాలన్నీ సచివాలయ సిబ్బందికి ఉంటాయని, ఈ అధికారం తో గ్రామాల అభివృద్ధి, విశాల ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే పనులను చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, గ్రామ ప్రయోజనాల పై ప్రజా ప్రతినిధులకు అవగాహన కలిగించి వారితో కలుపుకొని పనులు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ఉద్దేశ్యాలను అర్ధం చేసుకుని సక్రమంగా అమలు జరిగేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకం పై దృష్టి పెట్టి నాణ్యమైన భోజనాన్ని అందరికీ అందేలా తనిఖీ చేయాలన్నారు. గ్రామాలకు ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలన్నారు. ఎస్. డబ్ల్యు. పి.సి కేంద్రాలు, న్యూట్రి గార్డెన్స్, సంతలు, దుకాణాల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. సచివాలయ పరిసరాలు, అదే విధంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలాచూడాలన్నారు. సచివాలయ సిబ్బంది మార్క్ గ్రామాలపై పడేలా పనిచేయాలన్నారు. స్పందన వినతులు నాన్యంగా పరిష్కరిం చేయాలన్నారు.. సచివాలయానికి వచ్చే అధికారుల పట్ల, ప్రజా ప్రతినిధుల పట్ల గౌరవంగా ఉండాలని, మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వమిత్వ కార్యక్రమంలో గ్రామ కంఠాల కు టైటిల్ ఇచ్చే ప్రక్రియ అత్యంత జాగ్రత్తగా జరపాలని తెలిపారు. రెవిన్యూ అధికారుల సహకారం తో పారదర్శకంగా చేయాలన్నారు. మనసు పెట్టి గ్రామాల్లో పని చేయాలని, చేసే పని పట్ల అంకిత భావం ఉంటే సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లో హెల్మెట్స్ వాడాలని, ప్రభుత్వ నిబంధనలను ప్రభుత్వ అధికారులు పాటించి ప్రజలకు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా.అశోక్ కుమార్, డి.పి.ఓ నిర్మల దేవి, జిల్లా కో ఆర్డినేటర్ అశోక్ కుమార్ తదితరులు శిక్షణ ఇచ్చారు.

రాయితీపై పంపిణీకి సిద్ధంగా మినుము, పెసర విత్తనాలు

మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రబీ సీజన్లో రాయితీపై పంపిణీ చేసేందుకు మినుము, పెసర విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర వెల్లడించారు. కావాల్సిన రైతులు పాసు బుక్, ఆధార్, ఫోన్ నెంబరును తీసుకుని ఆర్బీకేల్లో సంప్రదించాలని సూచించారు. సంతగయి రమ్మపేట గ్రామంలో మండల వ్యవసాయధికారి ఆధ్వర్యంలో రైతులతో బుధ వారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఖరీఫ్ సీజన్లో ఈ-క్రాప్ చేసిన రైతులకు ఈ-క్రాప్ రశీదును ప్రింట్ తీసి ఒక కాపీ రైతులకు అందజేసి, వేరొక కాపీని రైతుల సంతకాలు తీసుకొని ఆర్బీకేల్లో భద్రపరచడం జరుగు తుందన్నారు. సమావేశంలో భాగంగా ధాన్యం కొను గోలు ప్రక్రియ గురించి రైతులకు అవగాహన కల్పించి, ఈ ప్రక్రియ కేంద్రం ద్వారా జరుగుతుందని తెలియపరిచారు. ప్రస్తుతం జరుగుతున్న పంట కోత ప్రయోగాల ఉపయోగాలు, ప్రాముఖ్యత గురించి ఏవో రవీంద్ర వివరించారు. ఈ నమావేశంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎల్.రవిచంద్ర, ప్రకృతి వ్యవ సాయ సిబ్బంది నాగమణి, గ్రామ పెద్దలు గోగాడ రామకృష్ణ, ఈశ్వరరావు, అప్పారావు, దేముడు, రైతులు పాల్గొన్నారు.

విద్యతో పాటూ క్రీడలకు సీఎం అధిక ప్రాధాన్యత

ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు, క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. బుధవారం జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు డిప్యూటీ స్పీకర్ కోలగట్లను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ ఈనెల 25 నుంచి 27 వరకు విజయనగరం పట్టణంలో రాజీవ్ స్టేడియంలో జరిగే ఆరవ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పురుషులు, మహిళల సీనియర్ పోటీలలో విజయ నగరం జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలన్నారు. శారీరక దారుఢ్యం తో పాటు, వ్యక్తిగత వికాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. క్రీడాకారులకు చక్కటి ప్రోత్సాహం, అవకాశాన్ని అందిం చినట్లయితే వారి ప్రతిభను సంపూర్ణంగా కనబరచి, చక్కని ఫలితాలు సాధిస్తారని నమ్మకం ఉందన్నారు. అన్ని రంగాలతో పాటు క్రీడా రంగాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉన్నామన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయిలో విజయనగర వాణిని వినిపించాలని అన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్లను కలిసినవారు ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి డోల మన్మధ కుమార్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, ఇండియన్ బాక్సింగ్ చీఫ్ కోచ్ కె నూకరాజు, బాక్సింగ్ కోచ్ ఈశ్వర్, ఎస్ ఈ రాజు, పూడి సంతోష్ కుమార్, ఏ. సంతోష్, ఎం. లక్ష్మణరావు తదితరులు ఉన్నారు

సత్యసాయి ట్రస్టు వారి క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుతో జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం, ముషిడిపల్లి పంచాయతీ చినఖండేపల్లి గ్రామంలో శ్రీసత్యసాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటవుతున్న కాన్సర్ ఆసుపత్రి ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం, చికిత్సలు, దయాలసిస్ వంటివి అందుబాటులోకి వస్తాయని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. సత్యసాయి ట్రస్టుకి చెందిన కుమార్ స్వామితో కలిసి శ్రీసత్య సాయి దివ్యామృతం ఓ.పి.డి బ్లాకును జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు బుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ శ్రీసత్యసాయి ట్రస్టు వారి క్యాన్సర్ ఆసుపత్రి ఏర్పాటుతో ఖరీదైన వైద్యం, రీసెర్చ్, దయాలసిస్ వంటి సేవలు నిరుపేదలకు ఉచితంగా అందుతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి కూడా దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ శ్రీసత్యసాయి ట్రస్టు వారు ఈ ప్రాంతంలో 100 పడకల ఉచిత క్యాన్సర్ ఆసుపత్రి, 30 దయాలసిస్ బెడ్లు ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గం 'గడప గడపకు మన ప్రభుత్వం' ఇంఛార్జి కె.వి.సూర్యనారాయణ రాజు, ఎం.పి.పి నంది సోమేశ్వరరావు, జెడ్పీ టీసీ ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందు కూరి సుధారాజు, స్థానిక సర్పంచ్ సొలుబొంగు దారప్ప, మాజీ సర్పంచ్ సొలుబొంగు కనకం, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషి కుమారి, కిల్తంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, పెదఖం దేపల్లి సర్పంచ్ యాళ్ళ రమణ, ఎం.పి.టి.సి బోదల దేముడు, నియోజకవర్గములోని పలు పంచాయితీల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎం.పి.టి.సిలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ఒకే కాన్పులో రెండు ఆవు దూడల జననం

ఆనందంలో రైతుకుటుంబం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బానాది గ్రామంలో ఓ రైతుకు చెందిన ఆవు ఒకే కాన్పులో రెండు దూడ పెయ్యిలకు జన్మ నిచ్చింది. గ్రామానికి చెందిన దుడ్డు జగ్గారావు, సన్యాసమ్మ దంపతులు సొంతంగా పెంచుకుం టున్న ఆవు రెండు దూడ పెయ్యిలకు జన్మనివ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ ఆవు ఇప్పటి వరకు మొదటి మూడు కాన్పుల్లో ఒక్కొక్క పెయ్యికి జన్మనివ్వగా నాలుగో కాన్పులో రెండు దూడ పెయ్యిలకు జన్మనిచ్చిందని రైతు జగ్గారావు తెలిపారు. ప్రస్తుతం రెండు పెయ్యిలు ఆరోగ్యవంతంగా ఉన్నాయన్నారు.

మూన్నాళ్ల ముచ్చటగా తారు రోడ్డు పనులు

- నాణ్యతాలోపంతో పెచ్చులూడిన వైనం
- నరకప్రాయంగా మారిన బొద్దాం శృంగవరపుకోట రోడ్డు
- పట్టించుకోని ఆర్ & బి అధికారులు

విశాలాంధ్ర-వేపాడ : (ప్రస్తుతం ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులపై దృష్టి సారించి ప్రతిపక్షాలు విమర్శలు తిప్పికొట్టేందుకు నడుబిగించి అతలాకుతలమైన రహదారులును అభివృద్ధి చేసెందుకు కోట్లాది నిధులు వెచ్చించి పనులు చేయిస్తుంటే అ పనులు మున్నాళ్ల ముచ్చటగా మారి ప్రయాణికులకు నరక ప్రాయంగా మారిందని చెప్పక తప్పదు.రోడ్లు వేసిన సమయంలో పనులు దగ్గర వుండి పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు కాంట్రాక్టర్లు తో కమ్మక్కై పనులు నాణ్యతా లోపంగా జరిగినా పట్టించుకోకపోవడం వలన తారురోడ్డు ఈ దుస్థితికి చేరిందో లేక నాణ్యతతో కూడిన మేటీరియల్ వాడక ఇలా జరిగిందో అర్ అండ్ బి అధికారులకే తేలియాలి.) మండలంలోని విశాఖ అరుకు రోడ్డులో బొద్దాం నుండి కోత్త బొద్దాం, వెంకట రమణపెట వరకు రెండు కిలోమీటర్ల మెర తారురోడ్డు అతలాకుతలమై పెచ్చులూడి రోడ్డు శిధిలమవడంతో వాహన చోదకులు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు.నిరంతరం విశాఖ అరుకు విహార యాత్రకు వేళ్ళు యాత్రికులతో రద్దీగా వుండే ఈ రహదారిలో అత్యధిక ప్రమాదాలు జరుగుతున్న విషయం ఏవ్వరీకి తేలియనిది కాదు కాగా రాత్రిపూట ప్రయాణికులు ఏ ప్రమాదానికి గురవ్వాల్సి వస్తుందోనని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. స్థానిక ఏమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎంతో కృషితో ఈ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించి తారురోడ్డు పనులు వేగవంతం చేయించినప్పటీ అనతి కాలంలోనే ఈ రోడ్డు ఇలా తయారవ్వడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయించాలని లేకుంటే జరిగే ప్రమాదాలకు అదికారులే భాధ్యత వహించాలని వాహన చోదకులు ప్రయాణికులు అంటున్నారు.ఈ విషయమై రోడ్లు భవనాలు నేషనల్ హైవే అధికారులు ఇ.ఇ శ్రీనివాసులు డి.ఇ.నరసింహం. జే.ఇ సురేష్ కుమారులను వివరణ కోరగా పెందుర్తి నుండి బొడ్డవర వరకు నాలుగు రోడ్ల నేషనల్ హైవే మంజూరయినందున ఏపనులు చేయలేదని కావున గతంలో ఈ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని అయితే అ రోడ్డు బాగా పాడయిపోయిందని దానికి మరల మరమ్మత్తులు తోందరలో చేపడతామని అన్నారు.

వికలాంగ పింఛన్లను ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో భుదవారం వెలగవలస గ్రామ సచివాలయం పరిధిలో గల డి.గదబవలస పంచాయతీలో వికలాంగుల పింఛనులను పరిశీలనలో పాల్గొన్న ఎంపీడీఓ ఎన్ రామకృష్ణ. ఈ సందర్భంగా వెలగవలస సచివాలయమునకు సంబంధించి 82 వికలాంగుల పింఛనులను తనిఖీ చేయడం జరుగుతుంది అని ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా లోబడి పునరుద్దరించడం జరుగుతుందని తెలియజేసారు.

జీరో టిల్లేజ్ తో రైతులకు ఎంతో మేలు...

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వరికోత తరువాత దున్నకుండా మొక్కజొన్న నాటే జీరోటిల్లేజ్ మేలు జరుగుతుందని డాక్టర్ రెడ్డీస్ పౌండేషన్ ఏరియా మేనేజర్ హరిబాబు తెలిపారు. మండలంలోని సతివాడలో బుధవారం రెడ్డీస్ పౌండేషన్ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డీస్ పౌండేషన్ ఏరియా మేనేజర్ హరిబాబు ఎసిఎ ప్రోగ్రాం ద్వారా రైతులకు అందించే సేవలకోసం వివరించారు. రైతులకు వీల్ మార్కర్ లు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసి రెడ్డి సత్యనారాయణ రెడ్డీస్ అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రైతులు పౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల మేర ముద్రా రుణాలు

బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త అగ్రహారం శాఖ మేనేజర్ శశిభూషణరావు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల మేర ముద్ర రుణాలను అందజేశామని బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త అగ్రహారం శాఖ మేనేజర్ కె. శశిభూషణరావు వెల్లడించారు. బుధవారం సాయంత్రం కొత్త అగ్రహారం శాఖ కార్యాలయంలో వినియోగదారుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాలవారు, కొత్త వ్యాపారాలను ప్రారంభించేందుకు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువత ఆటో రిక్షాల వంటి వాహనాల కొనుగోలుకు ప్రైవేటు ఫైనాన్సర్ల వలలో పడి మోసపోవద్దని, అధిక వడ్డీలు చెల్లించలేక ఆటోలు అమ్ముకొని రోడ్డున పడే పరిస్థితి తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు.ఆటో రిక్షాల దగ్గర నుంచి వ్యాపారానికి సంబంధించిన అన్ని రకాల వాహనాలు కొనుగోలుకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాల రుణాలకు సంబంధించి కేవలం 8.25% వడ్డీతో రుణాలు అందించడం జరుగుతుందన్నారు. సెక్యూరిటీ లేకుండానే కోటి రూపాయలు వరకు రుణాలను మంజూరు చేసే సదవకాశం బ్యాంక్ ఆఫ్ బరోడా అవకాశం కల్పిస్తుందన్నారు. బ్యాంకు అమలు చేస్తున్న పథకాల పట్ల యువత అవగాహన పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో బ్యాంక్ ఆఫ్ బరోడా చిన్న వీధి బ్రాంచ్ మేనేజర్ బంకపల్లి సురేష్ , రింగ్ రోడ్డు మేనేజర్ ఉదయ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ మేనేజర్ ఎస్.సుధాకర్, సౌమ్య, పలువురు మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా విశాఖ డెయిరీ

మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరావు

నామినీకి చెక్కును అందిస్తున్న దృశ్యం.

విశాలాంధ్ర-వేపాడ: పాడి రైతులకు ఎల్లప్పుడు అండగా విశాఖ డైయిరి నిలుస్తుందని మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు అన్నారు. మండలంలోని బానాది గ్రామంలో పాలసంఘం-2లో ఇటీవల పాడి రైతు రెడ్డి సింహాద్రి అనారోగ్యం కారణం వలన మృతి చెందగా నామిని అయిన రెడ్డి లక్ష్మికి రూ.20 వేలు రూపాయలు భీమా చెక్కుని బుదవారం అయన చేతులమీదుగా అందచేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాడి రైతు తాత్కాలిక ప్రయోజనాల కోసం ప్రైవేట్ డైయిరిలకి పాలు పోసి నష్టపోతున్నారని, ప్రైవేటు డైరీలను నమ్మకుండా పాడి రైతులకు అండగా వునటున విశాఖ డైరీనే నమ్మాలని ఆయన కోరారు. విశాఖ డైరీలో పాలు పోయడం వలన బీమా తో పాటు హెల్త్ కార్డులు కూడా మంజూరు జరుగు తుంది. అలాగే విశాఖ డైరీలో పాలు పోస్తున్న పాడి రైతల పిల్లలకు స్కాలర్‌షిప్‌లతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా విశాఖ డైయిరీ కల్పిస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో డైయిరీ సూపర్వైజర్ నాయిడు బాబు సంఘం వేతన కార్యదర్శి గొంప సత్యనారాయణ,పాల సంఘం డైరెక్టర్ గుమ్మడి తాతయ్యలు, హెల్పర్ కండిపల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల చదువుకు వారి తల్లిదండ్రులు సహకరించాలి

ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య

విశాలాంధ్ర-డెంకాడ : మండలంలోని అక్కివరం వద్దనున్న మోడల్ పాఠశాల లో బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సంధ్య అధ్యక్షతన విద్యార్ధులకు వారి తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో కొన్ని నిర్మాణాత్మక మూల్యాంకమైన పిల్లల చదువులపై వారి ఫలితాలపై చర్చించారు. విద్యా ప్రమాణ పరంగా వెనుకబడిన విద్యార్ధులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తీర్మానించారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఫలితాలను సాధించడానికి రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. దీనికి తల్లిదండ్రులు సహకారం ఎంతో అవసరం అని తెలిపారు అదే విధంగా పిల్లలకు భోజనశాల సైకిల్ స్టాండు ప్రహరీ గోడ సమావేశ మందిరము మొదలైన నిర్మాణాలకు తల్లిదండ్రులు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలని కోరారు. దీనికి తల్లిదండ్రులు సమ్మతిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చైర్మన్ మద్దాడ రాము పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదుకు ప్రత్యేక చర్యలు

డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో చైతన్య సదస్సులు

విశాలాంధ్ర-వేపాడ: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మండల తహ శీల్దార్ ఎస్ కృష్ణంరాజు తేలిపారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ 18ఏళ్ల నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా తమ ఓటు నమోదు కోసం ప్రతి డిగ్రీ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులతో సమావేశమై చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నాటికి 18ఏళ్ల నిండిన వారుంటే ఫారం - 6ను నింపి ఓటరు నమోదుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు . అర్హులైన విద్యార్థులతో పాటు వారి కుటుంబాల్లో అర్హులుంటే ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన సిబ్బంది వచ్చి ఫారం - 6లు అందజేస్తారన్నారు. ఓటరు నమోదుకు 10వ తరగతి మార్కుల జాబితాతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు బి ఎల్ ఓ లకు అందజేయాలన్నారు . ఓటరు నమోదు ప్రక్రియ ఈనెల 9వ తేదీన ప్రారంభం కాగా డిసెంబర్ 8వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు . అలాగే నమోదు చేసిన ఓటర్ల జాబితాను వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన ప్రకటిస్తామన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చైతన్య పర్చడం జరిగిందని తహశీల్దార్ కృష్ణంరాజు తెలిపారు.

గ్రామ పురోనీలు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకోవాలి

తహశీల్దార్ కృష్ణంరాజు

విశాలాంధ్ర-వేపాడ: గ్రామాల్లో గ్రామ పురోనీలు ద్వారా భూములు కొనుగోలు చేసుకున్న రైతులు క్రమబద్ధీకరణకు గాను గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని తహశీల్దార్ ఎస్. కృష్ణంరాజు తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పురోనీలు(సాదా బైనామాలు) ద్వారా కొనుగోలు చేసుకున్న భూములకు సంబంధిత రైతులకు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఈ మేరకు జీవో ఎంఎస్ నెంబర్ 661/9-22న జీఓ జారీ చేసిందన్నారు. ఈ జీఓ ప్రకారంగా ఎన్నో ఏళ్లగా క్రె పురోనీల ద్వారా కొనుగోలు చేసిన భూములుకు క్రమబద్ధీకరణ లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని దీనిని నివారించి రైతుకు సదరు భూమిపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ఈ చర్య చేపట్టిందన్నారు.క్రె పురోణీల ద్వారా భూములు కొనుగోలు చేసుకున్న రైతుకు కొనుగోలు చేసే భూమితో పాటు రెండున్నర ఎకరాలు పల్లపు భూమి లేక ఐదు ఎకరాల మెట్టు భూమి,గల రైతులకు ఉచితంగా భూమిని రైతు పేరున రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడం జరుగుతుం దన్నారు. అలాగే రెండున్నర ఎకరాల భూమికి పైబడి ఐదు ఎకరాల మెట్టు భూమికి పైబడి ఉన్న రైతు లకు కొనుగోలు చేసుకున్న భూమి కి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిర్ధారించిన రేటును చలానా ద్వారా చెల్లిస్తే వారి పేరున కొనుగోలు చేసుకున్న భూములను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎకరా పల్లపు భూమి, రెండున్నర ఎకరాల మెట్టు భూమి గల రైతు కూడా కొనుగోలు చేసిన భూమికి మార్కెట్ రేటు ప్రకారం ఫీజు చెల్లించవలసిన అవసరం ఉంటుందన్నారు.అయితే రైతు భూమిపై తప్పనిసరిగా సాగులో ఉండాలని అలాగే కొలుగోలు చేసుకున్నట్లు హక్కుపత్రం,ఆధార్‌తో పాటు గ్రామ సచివాల యాల్లో నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కృష్ణంరాజు,ఉప తహశీల్దార్ సన్యాసినాయుడులు సూచించారు.

జరజాపుపేట దుకాణాల్లో తనిఖీలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేట దుకాణాల్లో కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ బుధవారం తనిఖీలు నిర్వ హించారు. ప్లాస్టిక్ విక్రయిస్తున్న షాపుల నుంచి 5కేజీలు స్వాధీనం చేసుకుని అపరాధ రుసుం వసూలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్లాస్టిక్ వాడడం వల్ల వచ్చే అనార్థాలకోసం వివరించారు. క్లాత్ బ్యాగులు వాడాలని సూచించారు. నెల్లిమర్ల మొయిన్ రోడ్డులో తడిపొడి చెత్తలు వేరు చేసే విధానంపై కమిషనర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, శానిటరీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా బొంగ భానుమూర్తి నియామకం

నియామకపత్రం అందజేసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేతులమీదుగా జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా నియామకం చేయబడిన బొంగ భానుమూర్తికి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం-1989 సమగ్రంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. అంబేద్కర్ సిద్ధాంతం స్ఫూర్తితో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చేపడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనను జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

వైభవంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జయంతోత్సవాలు

బాబాను దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులో గల సాయిగిరి మందిరం, పెదఖండేపల్లి రోడ్డులో ఉన్న దత్తగిరి మందిరంలో భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి 97వ జయంత్యుత్సవాలను అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. పుణ్యగిరి రోడ్డులో శ్రీసత్యసాయిబాబా ఆలయ కన్వీనర్, ఏపీపీ పి.కేశవరావు ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో సాయిబాబా చిత్రపటానికి జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు దంపతులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ ఎమ్.వెంకటలక్ష్మి, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, ఉప సర్పంచ్ మోపాడ కుమార్, ఎస్.కోట ఎం.పి.టి.సి-4 వాకాడ సింహాచలం, వార్డు మెంబర్ సూరిబాబు, నాయకులు మోపాడ శ్రీను, వాకాడ రమణ, శ్రీ సత్యసాయి సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం భగవాన్ సత్యసాయి ఆలయాల్లో భారీ అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రభుత్వ నిధులు చర్చిలకు కేటాయించడానికి వ్యతిరేకంగా హిందూ ధార్మిక సంస్థలు పోరాడాలి

రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సమాఖ్య

జిల్లా అధ్యక్షుడు ఇనుగంటి రాకేష్ శర్మ పిలుపు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : ప్రభుత్వ నిధులు ప్రైవేట్ రంగానికి చెందిన చర్చిలకు కేటాయించడానికి వ్యతిరేకంగా హిందూ ధార్మిక సంస్థలు పోరాడాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘ సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఇనుగంటి రాకేష్ శర్మ పిలుపు నిచ్చారు. బ్రాహ్మణ ఐక్య వేదిక కార్యదర్శి ద్వారక వాసు ఆధ్వర్యంలో స్థానిక బాబామెట్ట లో బుధవారం బ్రాహ్మణ సంఘ సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాకేష్ శర్మ మాట్లాడుతూ చర్చి ల మరమ్మతు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గంనికి కోటి రూపాయలు చొప్పున 175 కోట్లు కేటాయించడాన్ని బ్రాహ్మణ ఐక్య వేదిక త్రీవంగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వానికి అన్ని కులాలు, అన్ని మతాలు సమానమే అయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఒక మతానికి నిధులు కేటాయించడం సవతల్లి ప్రేమ అవుతుందని విమర్శించారు. ఈ చర్యలపై పోరాడడానికి హిందూ ధార్మిక భక్తులు, సంఘాలు ముందుకు రావాలని రాకేష్ శర్మ విజ్ఞప్తి చేశారు. కార్యదర్శి ద్వారకా వాసు మాట్లాడుతూ హిందూ దేవాయాల నుండి వచ్చే ఆదాయం ఎటు వెళుతోందని ప్రశ్నించారు. ఈ సమావేశం లో బ్రాహ్మణ ఐక్యవేదిక ఉపాధ్యక్షులు చెంచల రవీంద్ర,మర్ల రవి కుమార్,నందగిరి శ్రీనివాసరావు, ఎస్ఎన్ ఆచారి, హేజీబు సత్యన్నారాయణ, పప్పు సంతోష్ కుమార్ విశ్వేశ్వర శాస్త్రి, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

పెదబూరాడపేటలో కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని పెదబూరాడపేట పురాతన శివాలయంలో బుధవారం కార్తీక దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పూజలు నిర్వహించారు. దీపోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు మక్కువ వెంకట రమణ, మక్కువ రమణ, తదితరులు పాల్గొన్నారు.

సత్య సాయిబాబా 97వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సీతంపేట : సత్యసాయి సేవా సమితి ఆధ్వ ర్యంలో సాయిబాబా 97వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు మహిళలు అమృత కలశాలలుతో నగర సంకీర్తన పురవీధుల్లో తిరిగారు. అనంతరం సీతంపేట సర్పంచ్ కళావతి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, నారాయుడు మాస్టర్ సత్య సాయి జెండా ఆవిష్కరించి, మంగళ హారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, దుస్తులు, పళ్ళు పంపిణీ జరిపారు. మధ్యాహ్నం నారాయణ సేవ ద్వారా అన్నదానం కార్యక్రమం నిర్వ హించారు. సాయంత్రం సత్య సాయి ఊరేగింపు కార్యక్రమం కోలాటాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జి నరసింహులు, కేవీ నాయుడు, అడపాక వెంకటరమణ, డి శ్రీరాములు, రత్నాల చంద్రశేఖర్, ఘంటా రామకృష్ణ, బి జనార్ధన, జి శ్రీనివాసరావు, ఇందుపు త్రినాధ రావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవన జ్యోతి, జిసిసి డిఎమ్ సంధ్య రాణి,డా "వెంకటరావు పాల్గొన్నారు.

రేషన్ సరుకులు సరఫరాపై సమీక్ష

విశాలాంధ్ర - భామిని : గిరిజన పల్లెల్లో రేషన్ సరుకులు సరఫరా పై సబ్ కలెక్టర్ నూరుల్ కుమార్ సమీక్ష. తహసీల్దార్ కార్యా లయంలో కొండ ప్రాంతాలలో వున్న గిరిజన గ్రామాలలో ఇంటింటికి ఉచిత బియ్యం సరఫరా పై ఎండి ఎం ఆపరేటర్స్, డీలర్స్, జిసిసి సేల్స్‌మన్, సి ఎస్‌డిటిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సవర పాడు జి సి సి పరిధిలో కొన్ని గిరిజన గ్రామాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం లేక, వెళ్లేందుకు వెహికల్ కెపాసిటీ లేక, కొన్ని ప్రాంతాలలో సెల్ సిగ్నల్ లేక, ఆ గ్రామాలలో వున్న గిరిజనులు జిసిసికి వచ్చి సరుకులు మోసుకు వెళ్లాల్సి వస్తుందని, కొన్ని ప్రాంతాలకు వెహికల్స్ వెళ్లిన సిగ్నల్ ఉండదని, వెహికల్ తో బియ్యం పంపిణికి వెళ్లిన, స్థానిక వాలంటీర్స్ సమాచారం ఇవ్వకపోవడం వలన కూలీ పనులకు వెళ్లి పోతున్నారని, బియ్యం పంపిణి అంశాన్ని వాలంటీర్ లు ప్రజలకు సమాచారం ఇవ్వడం లేదని డిప్యూటీ కలెక్టర్ కి ఎం డి ఎం ఆపరేటర్స్ తెలిపారు. గత రెండు నెలలు గా రేషన్ షాపులుకు కంది పప్పు, పంచదార సరఫరా లేదని, ప్రజలు ఈ విషయం అడుగుతున్నారని డీలర్స్ తెలిపారు, మండలం లోని పెద్దదిమిలి లో జరుగుతున్న సమగ్ర భూ సర్వే ను పరిశీలించారు. సివిల్ సప్లై డిటి మధుసూదనరావు, జిసిసి డివిజన్ మేనేజర్ సంధ్య రాణి, జిసిసి మేనేజర్ అమోష్, తహసీల్దార్ అప్పారావు పాల్గొన్నారు.

డిసెంబర్ 10లోగా పది ఫీజులు చెల్లించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : డిసెంబర్ 10వ తేదీలోగా పదవ తరగతి ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి రమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ, రెసిడెన్షియల్, ప్రైవేటు, మహాత్మా జ్యోతి, ఐటీడిఎ, కెజిబివిలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఫీజును ఆన్లైన్ లో చెల్లించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల లాగిన్ %www.bsc.ap.gov.in% లో ఫీజు చెల్లించాలని వివరించారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 10వ తేదీ వరకు వెబ్ సైట్ అందుబాటులో ఉంటుందన్నారు. రూ. 50 అపరాధ రుసుంతో డిసెంబర్ 20, రూ. 200 అపరాధ రుసుంతో డిసెంబర్ 25, రూ. 500 అపరాధ రుసుంతో డిసెంబర్ 30 వరకు ఫీజును చెల్లించవచ్చని వివరించారు. ఆన్లైన్ లో ఫీజును చెల్లించే సమయంలో ఎటువంటి తప్పులు లేకుండా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆప్రకటనలో సూచించారు.

జూనియర్ యూత్ రెడ్ క్రాస్ కమిటీలు పునరుద్ధరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలలో భాగంగా ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలల్లో జూనియర్ యూత్ రెడ్ క్రాస్ కమిటీలును బుధవారం పునరుద్ధరణ చేశారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో సంబందింత కమిటీలలో ఉన్న విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, విద్యుత్, నీటి పొదుపు,పారిశుద్యం, తడి పొడి చెత్త నిర్వాహణ, సామాజిక సమస్యలు వంటి అంశాలపై అవగాహన కల్పించటం జరుగుతుందని రెడ్ క్రాస్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధి గౌరిశంకర్, స్థానిక రెడ్ క్రాస్ సభ్యులు డి.సూర్యారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవరావు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్.కోట యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

రహదారి సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర - భామిని : మండల కేంద్రంలో గల ఎస్.సి కాలనీకి రహదారి సౌకర్యం కల్పించాలని సబ్ కలెక్టర్ నురుల్ కుమార్ కు అంబే ద్కర్ యువజన ప్రతి నిధులు సబ్ కలెక్టర్‌కు విన్న వించారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉన్న ప్పటికీ రహదారి సౌకర్యం లేదని వారన్నారు. మెయిన్ రోడ్డు కూడలిలో అంబేత్కర్ విగ్రహానికి రెండు ప్రక్కల రహ దారి విస్తరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవిటి రాజు , లోపింటి రాజేష్, బొమ్మాళి సంజీవ్ తదితులున్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారానే దాన్యాన్ని కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - సీతానగరం : గ్రామాల్లో వరి పంటకోతలు ముమ్మరంగా జరుగుతునందున రైతులు వద్ద నుంచి ధాన్యంకొనుగోలును నేరుగా రైతుభరోసా కేంద్రాల ద్వారా మాత్రమే జరగాలని, దీని కోసం రైతులవద్ద ఇండెంట్ తీసుకొని వారికి గోనె సంచులు అందించేందుకు వ్యవసాయ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. బుదవారం సీతానగరం మండల పరిషత్ కార్యాల యంలో ధాన్యంపంటకొనుగోలు సన్నద్ధతపై ప్రత్యేక సమీక్షా సమావేశంను మండలవ్యవసాయశాఖ అధికారి అవినాష్ సమక్షంలో 21సచివాలయంల పరిధిలో గల రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సహాయకులతో కలిసి నిర్వహించారు.గతంలో జరిగిన లోటుపాట్లు జరగకుండా, రైతులు దళారులనల్ల నష్టపోకుండా ప్రతీరైతు ధాన్యాన్ని కొనుగోలుచేసి వారికి నేరుగా బ్యాంకులద్వారా డబ్బులు వెళ్లేవిధంగా సిబ్బంది పని చేయాలన్నారు. రైతులకు చెల్లించే డబ్బులతో

పాటు రవాణా ఖర్చులు, గోనె సంచుల డబ్బులు వేయడం జరుగుతుందన్నారు .గ్రామాల్లో వాలంటీర్లతో అనుబంధంగాఉండి ఎక్కడ ధాన్యం కొనుగోలు జరగలేదన్న మాట లేకుండా చూడాలని కోరారు. వాలంటీర్లు సక్రమంగా సహకరించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా పిర్యాదులు వస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాలలో వాలంటీర్లు సహాయంతో క్లష్టర్ల వారీగా రైతులకు ముందుగానే కొనుగోలు ప్రక్రియపై అవగాహన సదస్సులు నిర్వహించి వారికి పూర్తిస్థాయిలో అవగాహనకల్పించి ఎవరూ కూడా దళారులను,రైస్ మిల్లర్లను ఆశ్రయించవలసిన అవసరం లేకుండా చూడాల న్నారు. ప్రభుత్వమే రైతులవద్ద నుంచి బస్తాను కొంటుందని చెప్పారు. గతంలో రైతులకు జరిగిన లోటుపాట్లు పునరావృతం కావని స్పష్టం చేశారు. ఒక బస్తారైతుకైన, వందబస్తాలు పండించిన రైతుకైన ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కి రూ, 2040 /- చెల్లించి కొనుగోలు చేయడం జరుగు తుందన్నారు. రైతులు ధాన్యంను నూర్చి అమ్మేముందు తప్పని సరిగా తేమశాతం 17 కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలని, అలాకాకుండా తేమశాతం ఎక్కువఉంటే ధాన్యం ఆరబెట్టాలని రైతులకు సూచించాలని కోరారు. రైతుభరోసాకేంద్రాల ద్వారా పంట కొనుగోలు విషయమై వ్యవసాయశాఖ అధికారులు. వ్యవసాయ సహాయకులు, వాలంటీర్లు అందరూ కూడా ముందస్తుగా వ్యవసాయ క్షేత్రంలో పర్యటించి రైతన్నలకు పూర్తి అవగాహన కల్పించి ధాన్యంకొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని, విధులు పట్ల నిర్లక్ష్యంవహిస్తే ప్రభుత్వంచాలా కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి అవినాష్, వ్యవసాయ పాల్గొన్నారు.

ఆర్‌బీకేలలోనే జీవ నియంత్రిత కారకాల తయారీ

విశాలాంధ్ర - పాచిపెంట : మండలంలో ప్రస్తుతం అత్యధికంగా మొక్కజొన్న వంట సాగవ్వుతుందని కత్తెర పురుగు ఆశించి పంటను విపరీతంగా నష్టపరుస్తుందని కత్తెర పురుగు విషయమై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి కే తిరుపతి రావు అన్నారు. రైతులు కనీసం మూడు నాలుగు సార్లు పురుగు మందుల పిచికారి చేయాల్సి వస్తుందని మార్కెట్లో దొరికే కత్తెర పురుగు నివారణ మందులు చాలా ఖరీదు అయినవని ఒకసారి పిచికారీ కి 500 నుండి 900 రూపాయలు ఖర్చు అవుతుందని జీవ నియంత్రిత మందుల ద్వారా తక్కువ ఖర్చుతో ఈ పురుగును నియంత్రణలో ఉంచుకోవచ్చని వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. మండ లంలో తాడూరు గ్రామ రైతులతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రధమంగా ఈ జీవ నియంత్రత కారకాల ద్వారా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఇతర రసం పీల్చు పురుగుల నివారణ ప్రయోగాత్మకంగా చేపట్టబడిందని తెలిపారు .కత్తెర పురుగు నివారణకు మెటారైజం ఇతర రసం పీల్చు పురుగుల నివారణకు బవేరియా బాసియానా వేరును చంపే నులిపురుగుల నివారణకు ప్యాసిలో మైసిస్ వంటి జీవ నియంత్రిత మందులను రైతు భరోసా కేంద్రంలోనే తయారుచేసి అతి తక్కువ ధరకే రైతులకు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగాలు చేపట్టారని ఈ ప్రయోగాలు సఫలీకృతం చేసుకోవా లన్నారు. అయితే రైతులకు పురుగుమందులపై అయ్యే ఆర్థిక భారాన్ని చాలావరకు తగ్గించవచ్చని తెలిపారు. ఒక లీటరు నీటికి రెండు మిల్లీలీటర్లు చొప్పున కలిపి పిచికారి చేసినట్లయితే కత్తెర పురుగు తో పాటు ఇతర రసం పీల్చు పురుగులు కూడా నివారించబడతాయిని రైతులకు తెలిపారు. పొటాష్ ఎరువు కు ప్రత్యా మ్నాయంగా జిల్లేడు కషాయం: పొగాకు పంటకు ఎర్ర పోటాష్ గా పిలవబడే మ్యూరైట్ ఆఫ్ పొటాష్ వాడితే దానిలో ఉండే క్లోరిన్ పొగాకు యొక్క ఆకు నాణ్యతను దెబ్బతీస్తుంది అని కావున పొటాష్ ఎరువులు రైతులు పూర్తిగా వాడటం మానేశారని అయితే నాణ్యమైన పొగాకు పంటకు పొటాషి ఎరువు కూడా అవసరమని కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి ఖర్చు లేని జిల్లేడు కషాయం పిచికారి ద్వారా నాణ్యమైన పొగాకును పొంద వచ్చని వ్యవసాయ అధికారి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద దండుపాటి రాము ఏపీ సీ ఎన్ ఎఫ్ ప్రతినిధులు యశోద తిరుపతి నాయుడు ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

చదువుపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - సీతంపేట : పూతికవలస బాలికోన్నత పాఠశాలలో బాలిక విద్యార్థినులకు దిశా చట్టం, బాల్య వివాహాలు చేసుకోవద్దని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు విద్యార్థినులు ఎదగాలని సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటారావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేటి సమాజంలో మహిళలు చాలా గౌరవంగా ఉన్నతమైన పదవుల్లో రాణిస్తున్నారని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి తద్వారా వారి కుటుంబాలను, సమాజంను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద,ఉపాధ్యాయులు, తదితరుల పాల్గొన్నారు.

రెడ్డివానివలసలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - సీతానగరం : అర్ వెంకంపేట సచివాలయంపరిధిలోని రెడ్డివానివలస వలస గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుదవారం సాయంత్రం ఎమ్మెల్యే జోగారావు ఆద్వర్యంలో జరిగింది.ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో కలిసిగ్రామం ఆరంభంలోగల పెద్దవీది నుంచి ప్రారంభించి గ్రామంలో ప్రతీ,గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వం వారికి అందచేసిన సహాయాన్ని వివరిస్తూ ప్రతీఒక్కరూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా గెలిపించాలని, ఆయనతోపాటు తనకు ఆశీర్వాదంలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల జడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, బిశ్రీరాములు నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు పోల ఈశ్వర నారాయణ, అంబటి కృష్ణం నాయుడు, రత్నాకర్, ఎన్ రామకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దళితులు ఐకమత్యంతో ఉండాలి

విశాలాంధ్ర - పాలకొండ : దళితులంతా ఐకమత్యంతో ఉండి హక్కుల కోసం పోరాటం పాలకొండ దళిత జేఏసీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పాలకొండ దళిత జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా సుమారు నాలుగు వందల మంది దళిత కుటుంబాలు ఒకేచోట చేసి ఆత్మీయ సమ్మేళనం చేయడం శు భపరిణామని, ఐకమత్యంతో కలిసిమెలిసి ఉంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో దళిత జేఏసీ నాయకులు ఎంపీపీ బొమ్మాళి భాను సుధాకర్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ వై. రాధాకుమారి, మాజీ జెడ్పీటీసీ ఎన్ని రాజు, లిల్లీ పుష్పనాథం, ఏపీజీఈఏ నాయకులు భరత్ భూషణ్‌రాజు, బత్తిన మోహనరావు, ఎస్. సంజీవరావు, యామాల సతీష్, జీ. రవి, బి. విష్ణు, ఎన్. సునీల్, కథనం ఎడిటర్ వై. ఈశ్వరరావు, మన జిల్లా దిన పత్రిక ఎడిటర్ అంపిలి శంకరరావు, పెద్దఎత్తున దళిత కుటుంబాలు వారు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు

విశాలాంధ్ర - తెర్లాం : భాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో 3 నుండి 10వ తరగతి చదువు తున్న 560 మందికి వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఆధ్వర్యంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ తోట లక్ష్మి తనిఖీలు చేయగా 25 మందికి కంటి అద్దాలు అవసరమని కొందరికి విటమిన్ లోపాలు ఉన్నాయని గుర్తించి వారికి ఉచిత కళ్ళ అద్దాలు మందులు పంపిణీ చేస్తామని ఆపరేషన్ అవసరం గల వారికి ఉచితంగా చస్తారని తెలిపారు. కంటి సమస్యలకు ప్రధాన కారణం అదే పనిగా టీవీ, మొబైల్స్ వాడటం, ప్రమాదాలు వలన వస్తున్నాయని పిల్లలు విటమిన్ ఏ ఆహార పదార్థాలు తీసుకొని టీవీ మొబైల్స్‌కి దూరంగా ఉంటే ఎటువంటి కంటి సమస్యలు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ త్రినాదరావు ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

విశాలాంధ్ర - తెర్లాం : భాడంగి మండ లంలో బుధవారం బాడంగి పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీ నిమిత్తం బొబ్బిలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.మోహన రావు సందర్శించారు. తనిఖీ లలో భాగంగా డీఎస్పీ స్టేషన్ యొక్క పరిసరాలు, రికార్డులు, కేసులలో సాధించిన పురోగతిని గురించి బాడంగి పోలీస్ స్టేషన్ ఎస్ ఐఆర్. జయంతి వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎస్ఐ మరియు సిబ్బందితో సమావేశమై వారి విధులను గురించి తెలుసుకున్నారు మరియు ప్రజలతో మమేకమై డ్యూటీ చేయాలని, రాత్రిపూట గస్తీ తప్పకుండా నిర్వహించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్. తిరుమలరావు, బాడంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. జయంతి, బాడంగి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డి.ములగలో అన్నదానం

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలోని డి ములగ గ్రామంలో శ్రీ పరదేశి తల్లి అమ్మవారు 11వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. డి.ములగ ఎం ములగ కె ములగ తదితర గ్రామాలకు చెందిన ప్రజలు తోపాటు సర్పంచ్ మడక కృష్ణవేణి మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం లు ఉదయం నుంచి పరదేశి తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదములను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణవేణి మాట్లాడుతూ పరదేశి తల్లి ములగ గ్రామాలతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల ఆరోగ్యం తో పాటు యోగక్షేమాలు అంతా చల్లంగా చూస్తుందని ప్రతి ఏడాది ఇదేవిధంగా ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పంటకోత ప్రయోగాల పరిశీలన

విశాలాంధ్ర - సీతానగరం : మండలం మండలంలో వైయస్సార్ పంటల బీమా పథకంకింద మండలంలో 128 వరిపంట ప్రయోగాలునిగా ఇంత వరకు మండలంలో 60 పంట కోత ప్రయోగాలు నిర్వహించామని జిల్లా ముఖ్య ప్రణాధికారి ఎవీర్రాజు తెలిపారు. బుదవారం బుడ్డిపేటగ్రామంలో పైలకృష్ణ రైతుపొలంలో 5లి5 వరిపంటకోత ప్రయోగాన్ని ఆయన దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.ఈప్లాట్లో 19 కేజీల 840 గ్రాముల దిగుబడి వచ్చిందని, దీని ప్రకారం ఎకరాకి సుమారుగా 38 బస్తాలుదిగుబడి రావచ్చునని చెప్పారు.

టీడీపీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలి

టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ఎన్నికలకు మనమంతా సిద్దంగా ఉండాలని, ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ ,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. బుధవారం పార్వతి పురం లయన్స్ కళ్యాణమండపంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంధ్యారాణి మాట్లాడుతూ మన రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి గడ్డుకాలం పట్టుకుందన్నారు. జగన్ సిగ్గుమాలిన సీఎం అని, అటువంటివారిని గద్దె దింపాలని అన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, దీన్ని ప్రజలు గమనించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారం తీసుకొచ్చేందుకు టిడిపి కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో అరాచకాలు, అకృత్యాలు ఎన్నో జరుగుతున్నాయని, వీటన్నింటినీ తిప్పికొట్టే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. మరలా తెలుగుదేశం పార్టీకి పూర్వభయం వస్తుందని ఆ దిశగా అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ పట్టణ మండల పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్ డి మోహన్ కొల్లి తిరుపతిరావు అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు అరకు పార్లమెంటరీ ఎస్సీ సెల్లి అధికార ప్రతినిధి గర్భ ఉదయభాను సీనియర్ నాయకులు కోల వెంకట్రావు ప్రదీప్ గౌరు నాయుడు రామ్మూర్తి రాజశేఖర్ కార్తీక్ తోపాటు పార్టీ నాయకుల్ను కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిరిజన సాగు భూములకు డీ పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : గిరిజనుల సాగు చేస్తున్న భూములకు డీ పట్టాలు ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం తాసిల్దార్ ఎం శివన్నారాయణకు వింత పత్రాన్ని అందజేశారు. గిరిజనులు సాగు చేస్తున్న బంజర భూముల గెడ్డను ఆనుకొని ఉన్న గెడ్డ పోరంబోకు భూములకు కొండ పోరంబోకు భూములకు డి పట్టాలు ఇవ్వాలని వ్యక్తిగత దరఖాస్తులు చేయిస్తూ ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామస్వామి మాట్లాడుతూ ఇప్పటికే పార్వతీపురం మండలంలో గత 30 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న బంజర భూములు మరియు కొండ పోరంబోకు భూములు గెడ్డ పోరంబోకు భూములకు సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని గత రెండు సంవత్సరాల నుండి కూడా పార్వతీపురం ఎంఆర్ఓ ఆఫీస్ చుట్టూ తిరిగిన ఏ సమస్యకు పరిష్కారం దక్కుకుంటుందని వాపోయారు. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కారం చేయాలని పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన వృత్త చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శివన్నారాయణ మాట్లాడుతూ గతంలో చేపిన సమస్యలు నా దృష్టిలో ఉన్నాయని అన్ని సమస్యలు కూడా పరిష్కారం చేస్తాను కొద్ది రోజులు సమయం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో పలువురు గిరిజనుల్ను పాల్గొన్నారు.

మండల స్థాయిలో డప్పుల పోటీలు

విశాలాంధ్ర - వేపాద : మండలంలోని కొండ గంగుబాడి శివారు ఎస్ కోట సీతారాంపురంలో ప్రముఖ జానపద డప్పు కళాకారుడు జామి పెంటయ్య మూడవ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన మండలస్థాయి డప్పుల పోటిలు అందరినీ విశేషంగా అలరించాయి. గిడుగు రామ్మూర్తి తెలుగు భాషా సేవజానపద కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పలు గ్రామాలకు చెందిన డప్పు వాయిద్యాల కళాకారులు పాల్గొని వినసొంపైన బాణీలలో డప్పుల ను వాయించారు. ఈ పోటీలలో మూలపర్తి రాముడు ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో పి శ్రీరాములు నిలిచారు. విజేతలకు జానపద కళాపీఠం ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జానపద కళాపీఠం అధ్యక్షులు బద్రి కూర్మారావు మాట్లాడుతూ, దివంగత జానపద డప్పు కళాకారుడు జామి పెంటయ్య గొప్ప వాయిద్య కళాకారుడన్నారు. జిల్లా రాష్ట్ర స్థాయిల్లో డప్పు వాయిద్యంలో మంచి గుర్తింపు పొందిన గొప్ప కళాకారుడన్నారు. ఈ విద్యను ఎంతో మందికి నేర్పించి జీవనోపాధి కల్పించిన గొప్ప మానవతావాదిగా ఆయన అభివర్ణించారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన జామి పెంటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బద్రి కూర్మరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జానపద కళాపీఠం సభ్యులు పి సురేష్, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ల ఫిజికల్ వెరిఫికేషన్

విశాలాంధ్ర- పార్వతీపురం రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో వికలాంగుల పింఛన్ల ఫిజికల్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో అఖిబ్ జావిద్ అన్నారు. బుధవారం మండలంలోని కవిటిభద్ర గ్రామంలో పింఛన్ పొందుతున్న వికలాంగుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్ల ఫిజికల్ వెరిఫికేషన్ సర్పంచ్ వై ఉషారాణి, ఆత్మమ చైర్మన్ వై తిరుపతిరావు, గంగాపురం, కవిటిభద్ర పంచాయతీ సెక్రటరీలు పుణ్యవతి, సూర్య ప్రకాష్, వీఆర్ఏ పండయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్ లు బృందంగా వెళ్లి ధ్రువపత్రాలు తో పాటు లబ్దారులను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అఖిబ్ జావిద్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పింఛన్ పొందుతున్న వికలాంగుల ఫిజికల్ వెరిఫికేషన చేయడం జరుగుతుందని లబ్ధిదారులు పొందుతున్న వికలాంగుల ధ్రుపత్రాల్లో పొందుపరిచిన అంశాలు వారిగా పరిశీలిస్తున్న పరిశీలించడం జరుగు తుందన్నారు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆన్లైన్ లో పొందుపరిచి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో 1300 వికలాంగుల పింఛన్లు సుమారుగా ఉన్నాయని వీటన్నింటినీ పరిశీలించేందుకు గ్రామపంచాయతీ సెక్రెటరీ తో పాటు ఇతర అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు . నియమించిన వెరిఫికేషన్ అధికారుల్ను సకాలంలో పూర్తి చేసి నివేదికను అందజేయాలని తెలిపారు.

త్వరితగతిన వంతెన పనులు పూర్తికి చర్యలు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : నీటి ప్రవాహం కారణంగా నిలిచిన పూర్ణపాడు, లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై నిర్మాణంలో ఉన్న భారీ వంతెన పనులు పూర్తికి ప్రత్యేక దృష్టితో చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కొమరాడ మండలం పూర్ణపాడు గ్రామం వద్ద వంతెన స్థితిగతులను పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డా. ఎంవిఆర్ కృష్ణాజీతో కలసి బుధవారం పరిశీలించారు. వంతెన పనులు నిలిచిపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. 2015 సంవత్సరంలో అంచనా విలువ రూ.7 కోట్లతో ఆర్ఆర్ కన్స్ట్రక్షన్ ఇన్ఫ్రా కంపెనీ పనులను ప్రారంభించారని, వంతెన పనులు పూర్తి అయ్యేందుకు మూడు పిల్లర్లు, స్లాబుల నిర్మాణం చేపట్టవలసి ఉందని కలెక్టర్ కు వివరించారు. వంతెన నిర్మాణం వలన 39 గ్రామ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నీటి ప్రవాహం తగ్గటంతో జూన్ నెలలోగా వంతెన పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పూర్ణపాడు గ్రామ ప్రజలు కలెక్టర్ ను కలిసి ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండేలా త్వరితగతిన వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్ రాధాకృష్ణ, పంచాయతీరాజ్ జెఈ సంతోషి, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు నమూనా సేకరణ

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : ధాన్యం కొనుగోలుకు నమూనా నాలు సేకరించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రేఖ అన్నారు. బుధవారం మండలంలోని కృష్ణపల్లి గ్రామంలో రైతు కల్లం వద్దకు వెళ్లి ధాన్యం నమూనా ను సేకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రేఖ మాట్లాడుతూ రైతుల వద్ద నుండి ధాన్యం నమూనాలను సేకరించి తేమ వాటి పరిస్థితి గ్రేడు తదితర వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు రైతులు పండించే పంటను ధాన్యాన్ని అమ్మకం కోసం గన్ని బ్యాగ్స్ ను తీసుకువెళ్లి రైతుబరోస్ కేంద్రమునకు తరలించవచ్చని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే గిట్టుబాటు ధర ప్రకారంగా రైతులకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. దళారులను ఎవరు నమ్మి మోసపోవద్దని మధ్యవర్తులు ఆశ్రయించవలసిన అవసరం లేదని అన్నారు. దాన్యం అమ్మకానికి ప్రభుత్వం కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని దీనిని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు .ఏవైనా సందేహాలు ఉంటే రైతు భరోసా కేంద్రంలో అడిగి తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలుకు పటిష్ఠ చర్యలు

విశాలాంధ్ర - పార్వతీపురం/ పార్వతీపురం టౌన్ : జిల్లాలో ధాన్యం కొనుగోలుకు పటిష్ఠ చర్యలు తీసుకోవడం జరిగిందని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎండి నాయక్ తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో సంబంధిత శాఖల సమన్వయంతో ముందుగానే పటిష్ఠమైన చర్యలు తీసుకొని రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

ధాన్యం దళారుల పాలు" శీర్షికన ఒక దినపత్రికలో బుధవారం ప్రచురితమైన వార్తపై జిల్లా మేనేజర్ స్పందిస్తూ వివరణ ఇచ్చారు. జిల్లాలో పాలకొండ, వీరఘట్టం, భామిని తదితర మండలాలలో బస్తాలలో నింపి కొనుగోలుకు ఎదురు చూస్తున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన చెంది దళారులకు ప్రభుత్వం తెలిపిన మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకుంటున్నారని వార్త ప్రచురించడం జరిగిందని పేర్కొంటూ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ప్రభుత్వం తరుపున ధాన్యం కొనుగోలు చేయు నిమిత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసిందని చెప్పారు. రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్ళు చేయు ప్రక్రియలో భాగంగా మండలాల వారిగా వరి కోతలు పూర్తయిన ప్రకారం వెంటనే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలుకు రైతు భరోసా కేంద్రాలలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కావలసిన మౌలిక సదుపాయాలు, ధాన్యం నాణ్యతను పరిశీలించే పరికరాలు, సిబ్బందిని ఏర్పాటు చెయ్యడం జరిగిందని వివరించారు. నవంబరు 3వ వారం నుంచి సంబంధిత సిబ్బందిని అన్ని ఆర్.బి.కెల వద్ద గల పిపిసిలలో ఉండాలని జిల్లా యంత్రాంగం ఆదేశాలు జారీచేయ్యటం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం (08963 293037, 7702003585) కు రైతుల వద్ద నుండి ఎటువంటి ఫిర్యాదులు ఇంత వరకు అందలేదని చెప్పారు. వార్తలో ప్రచురించిన పాలకొండ మండల రైతు వెంకట నాయుడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కాకపోవడంతో దళారులకు విక్రయించానని చెప్పడంలో వాస్తవం లేదని నాయక్ అన్నారు. వెంకట నాయుడు పాలకొండ మండలంలో తన పరిధిలో గల తుమరాడ రైతు భరోసా కేంద్రంలో సంప్రదించలేదని, ఏ దళారులకు విక్రయించ లేదని స్పష్టం చేశారు. దాన్యం కొనుగోలు ప్రారంభం కాలేదని, ధాన్యం దళారులకు అమ్ముకుంటున్నామని రైతులు ఎవరూ పౌర సరఫరాల సంస్థకు గాని, కంట్రోల్ రూంకు గాని ఎటువంటి ఫిర్యాదు చేయలేదని వివరణ ఇచ్చారు.